క్లుప్తంగా

ఘనంగా భీమన్న పండుగ


మొక్కు చెల్లించుకుంటున్న ముదిరాజ్‌లు

సిరికొండ: మండలంలో భీమన్న పండుగను ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు.

బీసీజీ వ్యాక్సినేషన్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

తాంసి: క్షయ వ్యాధిని అరికట్టేందుకు బీసీజీ వ్యాక్సినేషన్ వేయాలని భీంపూర్ వైద్యాధికారి నిఖిల్‌రాజ్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం భీంపూర్ పీహెచ్‌సీలో బీసీజీ వ్యాక్సినేషన్‌పై సిబ్బందికి అవగాహన కల్పించారు. టీబీ సోకడానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు తెలియజేయాలన్నారు. హెచ్‌ఈవో జ్ఞానేశ్వర్, స్టాఫ్‌నర్సు ప్రవీణ, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఇమ్‌ప్యాక్ట్‌లో ఆదివాసీ యువకుడి చోటు


వినోద్

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలం వాఘాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు గోడం వినోద్ కుమార్‌కు గంప గోవర్ధన్ స్థాపించిన ఇమ్‌ప్యాక్ట్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్‌లో చోటు దక్కింది. జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ సోను చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో నియామకపత్రాన్ని అందుకున్నారు. ఇమ్‌ప్యాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో చాలా మంది వివిధ రంగాల్లో రాణించారని వినోద్ కుమార్ తెలిపారు. అందులో భాగంగానే తాను బెస్ట్ మోటివేషనల్ స్పీకర్‌గా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నానని పేర్కొన్నారు.

భ్రమలు–వాస్తవాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సభ్యులు

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో సమ్మర్ క్యాంప్‌లో జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో 'భ్రమలు–వాస్తవాలపై మంగళవారం అవగాహన కల్పించారు. పేపర్ క్యాప్స్, మంటలు మింగడం, కూల్‌డ్రింక్స్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు జంక్‌ఫుడ్స్, బయట ఆహారం మాని, ఇంట్లో ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక సైన్స్ మేజిషియన్ మెస్రం రాజు, బాదు, జాదవ్ వికాస్, బలరాం, సరళా, సంధ్యా, శ్వేత, పవిత్ర తదితరులు ఉన్నారు.

పారిశుధ్యం లోపించకుండా చర్యలు


పారిశుధ్య పనులు చేస్తున్న ప్రైవేటు కార్మికులు

ఇంద్రవెల్లి: వర్షాకాలంలో పారిశుధ్యం లోపించ చర్యలు తీసుకుంటామని మేజర్ గ్రామపంచాయతీ ఈవో సంజీవ్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని బుద్ధనగర్, ప్రబుద్ధనగర్, మిలింద్‌నగర్ కాలనీలో మంగళవారం ప్రైవేటు కూలీలతో పారిశుధ్య పనులు చేపట్టారు. మురుగు కాల్వల పూడిక తొలగించారు. పంచాయతీ సిబ్బంది శంకర్‌లాల్ జైస్వాల్, గాయక్‌వాడ్ నారాయణ, ఇద్రిస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కరాటే శిక్షణ ముగింపు వేడుకలు

నిర్మల్‌టౌన్: ఝాన్సీ లక్ష్మీబాయి కరాటే శిక్షణ సమితి ఆధ్వర్యంలో గత నెల 24న ప్రారంభమైన వేసవి ఉచిత కరాటే శిక్షణకు సంబంధించిన ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు కరాటే శిక్షకురాలు కిన్నెర్ల మణాళిని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో సాయంత్రం 5:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పడకేసిన ప్రత్యేక పాలన!


మాన్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

- సమస్యల్లో పంచాయతీలు
- కొరవడిన పారిశుధ్యం
- భగీరథ పైప్‌లైన్లకు లీకేజీ
- సతమతమవుతున్న ప్రజలు


ఉబ్రీలోని పల్లెప్రకృతివనంలో ఎండినమొక్కలు

నార్నూర్: పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి రెడు, మూడు పంచాయతీల బాధ్యతలు అప్పగించటం, వారు చుట్టపు చూపుగా పల్లెల్లో పర్యటిస్తుండటంతో సమస్యల చిట్టా క్రమేణా పెరుగుతోంది. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలు, చేతిపంపులు మరమ్మతుకు నోచుకోకపోవటం, పారిశుధ్యంపై పర్యవేక్షణ కొరవడటంతో ప్రజలు సతమతమవుతున్నారు.

భారంగా విధుల నిర్వహణ

నార్నూర్‌లో 23, గాదిగూడ మండలంలో 25 మొత్తం 48 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. ఈ ఏడాది జనవరి నెలాఖరుకు గ్రామాల్లో పాలకవర్గాల గడువు ముగియటంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. ఒక్కో అధికారి రెండు, మూడు పంచాయతీల్లో పాలనను పర్యవేక్షించటం రోజువారీగా సాధ్యం కావటం లేదు. కనీసం వారానికోసారైనా ఆయా గ్రామాల్లో పర్యటించలేకపోతున్నారు. దీనికి తోడు వీరికి సొంత శాఖ విధులు ఉంటాయి. ఉన్నతాధికారులతో సమీక్షలు, సమావేశాలకు హాజరుకావాలి. కొంతమంది సాకులు చెప్పి విధులకు డుమ్మా కొడుతున్నారు. ఇంకొందరు ప్రత్యేక విధుల పేరిట పూర్తి సమయం కేటాయించటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎక్కడిసమస్యలు అక్కడే దర్శనం ఇస్తున్నాయి.

ఇదిగో సమస్యల చిట్టా

గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మిషన్ భగీరథ పైపులైన్లు చాలాచోట్ల లీకై నీటి సరఫరా సక్రమంగా జరగటం లేదు. పాడైన బోర్లను బాగు చేయించేవారు కరవయ్యారు. నీళ్లు పోయకపోవటంతో హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. నర్సరీల సంరక్షణ సక్రమంగా సాగటం లేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు దాదాపు 13 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులు రెండు నెలలకోసారి మంజూరవుతున్నా సరిపోక పంచాయతీలకు ఇక్కట్లు తప్పటం లేదు. పాలకవర్గం ఉన్న సమయంలో అప్పోసప్పో తెచ్చి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునేవారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారు. ఇప్పుడు పంచాయతీల్లో నిధుల లేమితో అధికారులు పట్టించుకోవటం లేదు. దీంతో ఏ గ్రామం లోచూసిన పారిశుధ్యం లోపం కనిపిస్తోంది. వర్షాకాలం ప్రారంభం కావడంతో వీధి దీపాలు లేక గ్రామాలు అంధకారంలో ఉంటున్నాయి. ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పర్యటించేలా చర్యలు తీసుకుంటాం. కార్యదర్శుల ద్వారా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పర్యవేక్షిస్తాం.

– ప్రభాకర్, డీఎల్‌పీవో

బీజేపీ సంబురాలు


నార్నూర్‌లోని గాంధీ చౌక్ వద్ద..


బేల: మిఠాయిలు తినిపించుకుంటూ..


తలమడుగు మండలం దేవాపూర్‌లో..

బేల: ఆదిలాబాద్ ఎంపీగా గోడం నగేశ్ గెలుపు పట్ల బీజేపీ నేతలు మంగళవారం సంబురాలు జరుపుకొన్నారు. బేలలోని శివాజీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, నాయకులు బోనిగిరివార్ గణేశ్, ఠాక్రే మురళీధర్, రామెల్లి మోరేశ్వర్, బర్కాడే రాము, బొడకుంటి రాకేశ్, ఠాక్రే సందీప్, శివకుమార్, ఇంద్రశేఖర్, నారాయణ పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద బీజేపీ నేతలు టపాసులు కాల్చారు. నాయకులు జాదవ్ రెడ్డి నాయక్, జ్ఞానోబా పుష్కర్, శేషారావు రాథోడ్, ప్రకాశ్, రామ్‌నివాస్, గజేందర్ ఉన్నారు.

నేరడిగొండ: మండలవ్యాప్తంగా బీజేపీ విజయోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. నేరడిగొండలో పార్టీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన సంబురాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంతోపాటు సొనాల, కౌఠ(బి)తోపాటు పలు గ్రామాల్లో బీజేపీ నేతలు, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొన్నారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు వెంకటేశ్, రమేశ్, సాయి, రాజు, నర్సింహదాస్, గంగయ్య, సంతోష్ తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలో బీజేపీ నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ అర్క పుష్పలత, బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: దేవపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు టపాసులు కాల్చారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థికి ఆధిక్యం రావడంపట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కిరణ్, శ్రీనివాస్, రాములు, మోహన్, అశోక్, నగేశ్, రవి, ఆశన్న, నారాయణ ఉన్నారు.


నేరడిగొండ: సంబరాల్లో పాల్గొన్న నాయకులు


బోథ్‌లో..


ఇంద్రవెల్లి: సంబరాల్లో పాల్గొన్న నాయకులు

నత్తనడకన 'కేజీబీవీ'


కొనసాగుతున్న కేజీబీవీ భవన నిర్మాణ పనులు

- మూడేళ్లవుతున్నా పూర్తికాని పనులు
- అధికారుల అలసత్వం
- ఈ విద్యాసంవత్సరమైన అందుబాటులోకి వచ్చేనా?

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బంగారుగూడలో కేజీబీవీ భవన పనులు నత్తనడకన సాగుతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారులు అలసత్వం కారణంగా పనులు పూర్తికాలేదు. మరో 12 రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. భవన నిర్మాణ పనులు పూర్తయి ఈ విద్యా సంవత్సరమైనా అందుబాటులోకి వస్తుందో లేదోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రభుత్వం జూలై 7, 2021న రూ. 3.50 కోట్లతో భవన నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ 15 నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంది. కానీ మూడేళ్లవుతున్నా నేటికి పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పనులు పూర్తికాక జాప్యం జరుగుతోందని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

పర్యవేక్షణ లోపం..

అద్దెభవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ప్రభుత్వాలపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారు. అందులో భాగంగానే స్పందించిన వారు నిధులు మంజూరు చేశారు. నిర్మాణ పనులు దక్కించుకుంటున్న కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పనులు పూర్తి చేయలేదు. దీంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు లేకపోలేదు.

పనులు పూర్తిచేస్తాం

కేజీబీవీ పనులు 15 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంది. వివిధ కారణాల వల్ల కొంత ఆలస్యమైంది. సంబంధిత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడంలో జాప్యం జరిగింది. ఈనెలలో పాఠశాలలు పునఃప్రారంభంలోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తాం.

– అశోక్, సోషల్ వెల్ఫేర్, ఈఈ, ఆదిలాబాద్

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

ఖానాపూర్: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీవో సరిత అన్నారు. మంగళవారం మండలంలోని పాత ఎల్లాపూర్, కొత్తపేట అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల్లో గ్రామస్తులు, పలువురు చిన్నారులతో సీడ్ బాల్స్ (విత్తన బంతుల)ను తయారు చేయించారు. అనంతరం వాటిని పలువురికి పంపిణీ చేశారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అంతకుముందు అంగన్‌వాడీ కేంద్రాల్లోని రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

ఊడిపోయిన రేలింగ్‌లు



బేల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతన అదనపు తరగతుల భవనంతోపాటు పాత గదుల భవనం వద్ద దివ్యాంగుల కోసం మూడు రేలింగ్‌లు నిర్మించారు. నాలుగు రోజుల క్రితం ఈదురు గాలులకు ఊడిపోయాయి. గత మార్చిలో మన ఊరు–మన బడి పథకంలో భాగంగా రేలింగ్ నిర్మించారు. రెండు నెలలకే ఊడిపోవడం నాసిరకం పనులకు నిదర్శంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు కోరుతున్నారు.

బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ

- 22 రౌండ్లవారీగా లెక్కింపు

ఇచ్చోడ: జిల్లాకేంద్రంలో మంగళవారం ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. బోథ్ నియోజకవర్గానికి 14 టేబుళ్ల ద్వారా 22 రౌండ్లలో లెక్కించగా, ఇందులో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా సాగింది. బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌కు 70,118 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు 65,204 ఓట్లు పోలయ్యాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు 22,472 ఓట్లు వచ్చాయి. కాగా, నియోజకవర్గంలో 1,65,157 మంది ఓట్లు వినియోగించుకోగా, ఇందులో 82,094 మంది పురుషులు, 83,062 మంది మహిళలు ఉన్నారు. మొత్తం 78.16 శాతం పోలింగ్ నమోదైంది.

- 1వ రౌండ్‌లో నగేశ్‌కు 2834, కాంగ్రెస్ అభ్యర్థికి 3516 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 682 ఓట్లు లీడ్ వచ్చింది.
- 2వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 5,207 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 6,769 దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థి 1,562 లీడ్ దక్కించుకున్నారు.
- 3వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 9,282 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 10,176 ఓట్లు రాగా, 894 ఆధిక్యతను సాధించారు.
- 4వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 12,706 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి 13,263 ఓట్లు సాధించి 557 ఓట్ల ఆధిక్యతను సాధించారు.
- 5వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 15,473 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 16,374 ఓట్లు రాగా, 901 ఓట్లతో ఆధిక్యత పొందారు.
- 6వ రౌండ్‌లో 17,729 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 19,323 ఓట్లు సాధించి 1594 ఓట్ల లీడ్ వచ్చింది.
- 7వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 21,398 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 23,076 ఓట్లు రాగా, 1678 ఓట్ల ఆధిక్యతను పొందారు.
- 8వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి 25,527 ఓట్లను సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి 25987 ఓట్లతో 460 లీడ్ వచ్చింది.
- 9వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 29,078 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 28,502 రాగా, బీజేపీ అభ్యర్థి 576 ఓట్ల ఆధిక్యత సాధించారు.
- 10వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 32,209 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 32,319 ఓట్లు దక్కాయి. 110 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థికి ఆధిక్యత సాధించారు.
- 11వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 36,111ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 35,818ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి 293 ఓట్లతో లీడ్‌లో ఉన్నారు.
- 12వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి 39,258ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థికి 38,877ఓట్లు వచ్చాయి. బీజేపీ 381 ఓట్ల ఆధిక్యత సాధించారు.
- 13వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి 40,977 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థికి 43,371 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 2,394 లీడ్ వచ్చింది.
- 14వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 43,932ఓట్ల రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 46,031ఓట్లు వచ్చా యి. కాంగ్రెస్ 2099 ఓట్లతో ఆధిక్యత సాధించారు.
- 15వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 47,175 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 48,036 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 861 లీడ్ వచ్చింది.
- 16వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 50,313 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 50,956 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి 643 ఓట్ల ఆధిక్యతను సాధించారు.
- 17వ రౌండ్‌లో బీజేపీకి 54,654 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 53,119 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో బీజేపీ 1,535 ఓట్ల ఆధిక్యత సాధించింది.
- 18వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికి 57,249 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 55,797 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో బీజేపీ 1,452 ఆధిక్యతను సాధించింది.
- 19వ రౌండ్‌లో బీజేపీ 62,097 ఓట్లు సాధించగా, కాంగ్రెస్‌కు 58,462 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 3,635 లీడ్ వచ్చింది.
- 20వ రౌండ్‌లో బీజేపీకి 64,830 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థికి 61,214 ఓట్లు దక్కాయి. బీజేపీ 3,616 ఓట్లతో ఆధిక్యంలో ఉంది.
- 21వ రౌండ్‌లో బీజేపీకి 67,843 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 63,611 వచ్చాయి. బీజేపీ 4,232 ఆధిక్యతను సాధించింది.
- 22వ రౌండ్‌లో బీజేపీకి 70,118 ఓట్లు రాగా, కాంగ్రెస్ 65,204 ఓట్లు వచ్చాయి. 4,914 ఓట్ల ఆధిక్యతను బీజేపీ అభ్యర్థి గొడం నగేశ్ దక్కించుకున్నారు.

బీజేపీకి కాంగ్రెస్ గట్టిపోటీ

బోథ్: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బీజేపీకి గట్టి పోటీనిచ్చింది. బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌కు 70,118 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు 65,204 ఓట్లు రాగా, బీజేపీకి 4914 ఓట్ల మెజార్టీ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 32,797 ఓట్లు రాగా, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి అదనంగా 32,407 ఓట్లు ఎక్కువ వచ్చాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు 22,472 ఓట్లు మాత్రమే వచ్చాయి. బీఆర్‌ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కి 76,792 ఓట్లు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో సక్కుకు 22,472 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల కన్నా 54,322 ఓట్లు తక్కువగా వచ్చాయి. బీఆర్‌ఎస్‌కు తక్కువగా వచ్చిన ఓట్లలో ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్‌కు మళ్లినట్లు తెలుస్తోంది.దీంతో కాంగ్రెస్‌కి గతంలో కన్నా 32,407 ఓట్లు ఎక్కువగా పోలయ్యాయి. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పుంజుకున్నట్లయింది.గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావ్‌కు నియోజకవర్గంలో 61వేలఓట్లు పోలయ్యాయి.

'ఆదిలాబాద్'లో బీజేపీకి స్వల్ప ఆధిక్యత

కైలాస్‌నగర్: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ నియోజకవర్గంలో జెండా ఎగరేసిన కమలం పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వల్ప ఆధిక్యత లభించింది. మంగళవారం వెల్లడైన ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌కు 82,394 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు 77,056 ఓట్లు పోలయ్యాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు 16,265 ఓట్లు మాత్రమే వచ్చాయి. నియోజకవర్గంలో మొత్తం 1,63,955 ఓట్లు పోలయ్యాయి.



ఆయా అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు

రౌండ్లు	బీఆర్‌ఎస్	కాంగ్రెస్	బీజేపీ
1	931	2061	3807
2	1613	2710	4720
3	1025	2577	4326
4	1225	3292	3569
5	1759	4462	3666
6	1253	2996	3133
7	1450	2971	2966
8	1493	2508	3490
9	918	3500	4012
10	953	2647	3048
11	461	4571	4607
12	601	3740	4482
13	320	3034	3677
14	295	6284	3185
15	269	4219	4678
16	235	5552	3131
17	344	4089	4444
18	294	4416	4613
19	297	2931	4949
20	304	4298	4972
21	225	4198	2919

ఓటింగ్‌శాతం పెరగడం హర్షణీయం


మాట్లాడుతున్న కంది శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగనిరీతిలో ఓటింగ్ శాతం పెరగడం హర్షణీయమని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2.50 లక్షల మైనస్‌గా ఉన్న ఓట్లను 78 వేలకుపైగా సాధించేందుకు శ్రమించిన నాయకులు, కార్యకర్తల కృషిని ఆయన కొనియాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, పెరిగిన ఓటింగ్ శాతం రానున్న ఎన్నికలకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటు వేసిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, ఓటమికి ఎవరూ నైరాశ్యం చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, లోక ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.